# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం గల ప్రాంతాలు

రాజేంద్రనగర్/శంషాబాద్/నార్సింగి, నవంబర్ 20 (ప్రభాత ఉదయం) రాజేంద్రనగర్, నార్సింగి, షాపూర్ విద్యుత్ సెక్షన్ లలో వివిధ మరమత్తుల నిమిత్తం గురువారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఆయా శిక్షణల అసిస్టెంట్ ఇంజనీర్లు తెలిపారు.



**రాజేంద్రనగర్ లో...**

రాజేంద్రనగర్ విద్యుత్ సెక్షన్ పరిధిలోని ఉప్పరపల్లి విద్యుత్ సబ్స్టేషన్ పరిధిలో చెట్ల కొమ్మలను తొలగించడం, నిర్వహణ పనులను చేపట్టడం కోసం గురువారం ఉప్పర్ పల్లి ఇండోర్ స్టేడియం విద్యుత్తు సబ్ స్టేషన్ పరిధిలో గురువారం ఉదయం పదిగంటల నుండి మధ్యాహ్నం 1:00 వరకు ఓటు వ్యూ కాలనీ, అశోక్ విహార్ కాలనీ, జన చైతన్య కాలనీ ప్రాంతాలు, మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు పరమారెడ్డి హిల్స్, సహారా హెూమ్స్, ఫోర్ట్ వ్యూ కాలనీ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ దుర్గాప్రసాద్ తెలిపారు.

**షాపూర్ లో...**

షాపూర్ విద్యుత్ సెక్షన్ పరిధిలోని శంకరాపురం విద్యుత్ ఫీడర్ పరిధిలో గురువారం ఉదయం 10 నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు, శంకరాపురం అగ్రికల్చర్ విద్యుత్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు తొండు పల్లి, సుభాషన గ్రీన్, ఇందిరమ్మ కాలనీ, భగీరథ కాలనీ ప్రాంతాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ సురేష్ రెడ్డి తెలిపారు.

**నార్సింగి సెక్షన్ లో...**

నార్సింగి విద్యుత్ సెక్షన్ పరిధిలోని ఇబ్రహీం భాగ్ విద్యుత్ సబ్స్టేషన్ పరిధిలో గల మిలిటరీ విద్యుత్ ఫీడర్ పరిధిలో గురువారం ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు రాందేవ్ గూడ, వన్ మోర్ నగర్ కాలనీ, నెక్నాపూర్ విలేజ్, ఫెయిర్ ఫీల్డ్ కాలనీ, ఇవివి కాలనీ, పైనీర్ ఎస్టేట్, వెంకటేశ్వర కాలనీ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ వి మణికంఠ తెలిపారు. విద్యుత్ వినియోగదారులు ఈ అంతరాయానికి సహకరించాలని ఆయన కోరారు



సి ఎస్ సి సెంటర్‌ను పరిశీలిస్తున్న అధికారులు

## కామన్ సర్వీస్ సెంటర్‌ల తనిఖీ

కేటీదొడ్డి, నవంబర్ 20(ప్రభాత ఉదయం) కామన్ సర్వీస్ సెంటర్ నిర్వాహకులు ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించాలని గద్వాల జిల్లా సీఎస్సీ కో-ఆర్డినేటర్ శ్రీకాంత్ సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని నందిన్నె, గువ్వలదిన్నె, చింతలకుంట తదితర గ్రామాల్లోని నిర్వహిస్తున్న సీఎస్సీ కేంద్రాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ సేవలను ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైనా సేవలు అందించాలని ప్రజలకు కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించాలని ప్రజలకు సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఎస్‌సి డిస్ట్రిక్ట్ మేనేజర్ శేఖర్, తదితరులు పాల్గొన్నారు.



పశు రక్త మార్పిడి సదుపాయంను ప్రారంభిస్తున్న పశువైద్య విశ్వవిద్యాలయం ఉపకులతి సభ్యాసాచి ఘోష్

## పశు రక్తమార్పిడి సదుపాయం ప్రారంభం

బుద్వేల్, నవంబరు20 ( ప్రభాత ఉదయం) : పీవీ నర్సింహ్మారావు పశువైద్య విశ్వవిద్యాలయం పరిధిలోని రాజేంద్రనగర్ పశు వైద్య కళాశాల వెటర్నరీ క్లినికల్ కాంప్లెక్స్ లో నూతనంగా ఏర్పాటు చేసిన పశు రక్త మార్పిడి సదుపాయాన్ని విశ్వవిద్యాలయం కులపతి సభ్యాసాచి ఘోష్ బుధవారం ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటి సారి పశు రక్త మార్పిడి సదు పాయాన్ని ఏర్పాటు చేశారు. ఈ సదుపాయం ఏర్పాటులో యాక్సిస్ బ్యాంకు సహకారం అందజేస్తుందన్నారు. ఈ సదుపాయం వల్ల రక్త హీనత కలిగిన పశువులకు ఉ పయోగం అన్నారు. పెంపుడు కుక్కలు, పిల్లుల యాజమానులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ శరత్ చంద్ర, డీన్ డాక్టర్ రఘునందన్, స్టూడెంట్ వెల్ఫేర్ అధికారి డాక్టర్ చిన్ని ప్రీతమ్. విస్తరణ విభాగం సంచాలకులు డాక్టర్ మహేం దర్. పరీక్షల విభాగం అధికారి డాక్టర్ గోపాల్ రెడ్డి, కంట్రోలర్ ప్రదీప్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఉదయ్ కుమార్, డాక్టర్ రామచంద్రరెడ్డి, డాక్టర్ సతీష్, తదితరులు పాల్గొన్నారు.



రాజేంద్రనగర్‌లో రోడ్ల కు మరమత్తులు చేస్తున్న జిహెచ్‌ఎంసి అధికారులు

## రోడ్లకు మరమ్మత్తులు ప్రారంభించిన జిహెచ్‌ఎంసి అధికారులు

రాజేంద్రనగర్, నవంబరు 20(ప్రభాత ఉదయం) రాజేంద్రనగర్ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చౌరస్తా లో గత అనేక నెలలుగా మంజూరు అయిన 6.50 లక్షల సీసీ రోడ్డు పనులు బుధవారం జిహెచ్‌ఎంసి అధికారులు ప్రారంభించారు. గత కొన్ని నెలలుగా పాడైపోయిన రోడ్డు రాజేంద్రనగర్ బిజెపి నాయకులు, రాజేంద్రనగర్ సర్కిల్ అధికారులకు చార్మినార్ జోనల్ కమిషనర్ వెంకన్న కు వినతి పత్రాలు అందజేశారు. దీంతో రాజేంద్రనగర్ ఈ ఈ నరేందర్ గౌడ్ ఆద్వర్యం లో సీసీ రోడ్డు పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏఈ వేణుగోపాల్, డివిజన్ ఎస్సీ మోర్చ ప్రధాన కార్యదర్శి ఈ వేణు గోపాల్. బిజెపి ఉపాధ్యక్షురాలు ఎం రమాదేవి మహిళా మూర్చ ప్రధాన కార్యదర్శి డి కవిత పాల్గొన్నారు. రోడ్లు మరమ్మతులు చేపట్టిన అధికారులకు స్థానికులు ధన్యవాదాలు తెలియజేశారు.



డాక్టర్ సీ హెచ్ శ్రీనివాస రావుకు మెమోంటో ప్రదానం చేస్తున్న కేంద్ర మంత్రి శివరాజ్ చౌహాన్

## డాక్టర్ సీహెచ్ శ్రీనివాసరావుకు సాయిల్ సైన్స్ ప్లాటినం జుబ్లీ స్మారక పురస్కారం

బుద్వేల్, నవంబరు20 ( ప్రభాత ఉదయం) న్యూ డిల్లీలో ఈ నెల 19న జరిగిన గ్లోబల్ సాయిల్స్ కాన్ఫరెన్స్ - 2024 లో రాజేంద్రనగర్లోని నేషనల్ అకాడమీ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ మేనేజ్మెంట్ (నార్డ్) డైరెక్టర్ డాక్టర్ సీహెచ్ శ్రీనివాసరావుతో పాటు నార్మ్ ప్రిన్సిపల్ సైంటిస్ట్ డాక్టర్ డి.దామోదర్రెడ్డిల కు అవార్డులు లభించాయి. సాయిల్ సైన్స్ రంగంలో విశేష కృషి చేసిన డాక్టర్ సీహెచ్ శ్రీనివాసరావుకు ప్రతిష్టాత్మకమైన ప్లాటినం జుబ్లీ స్మారక పురస్కారం లభించగా, ప్రిన్సిపల్ సైంటిస్ట్ డాక్టర్ డి.దామోదర్ రెడ్డిని ఇండియన్ సాయిల్ సైన్స్ అసోసియేషన్ ఫెలో గా చేర్చుకున్నారు. వీరిరువురికి కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ మంత్రిత్వశాఖ మంత్రి శివరాజేసిం గ్ చౌహన్ చేతుల మీదుగా సన్మానం చేశారు.

## ఇష్టానుసారంగా రోడ్ల తవ్వకాలు

బుద్వేల్, నవంబరు20(ప్రభాత ఉదయం) : రాజేంద్రనగర్ సర్కిల్ బుద్వేల్ గ్రీన్ సిటీ కాలనీలో అనుమతి లేకుండ రోడ్లను యదేచ్చగా తవ్వుతున్నారు. దీన్ని కాలనీ అసోసియేషన్ నాయకులు తీవ్రంగా ఖండిస్తున్నారు. కొత్తగా ఇండ్లు నిర్మిస్తున్న వారు భారీ వాహనాలను తీసుకురావడంతో రోడ్లన్ని పాడైపోయాయని గుర్తు చేస్తున్నారు. మంచిగా ఉన్న రోడ్లను డ్రైనేజీ పైపులైను పనులకు, మంచినీటి పైపు లైన్ పనుల ఏర్పాటు కోసం తవ్వకాలు చేపడుతున్నారు. దీనిపై బుధవారం గ్రీన్ సిటీ కాలనీ ప్రజలు రోడ్డు తవ్వకాలపై రాజేంద్రనగర్ సర్కిల్ ఇంజనీరింగ్ సిబ్బందికి ఫిర్యాదు చేశారు.



గ్రీన్ సిటీలో రోడ్ల తవ్వకాలు



యూజీసీ ఛైర్మన్ డాక్టర్ జగదీశ్వర్ ను కలసిన వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రోఫెసర్ ఆల్దాస్ జానయ్య

## యూజీసీ చైర్మన్‌ను కలసిన వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్

బుద్వేల్, నవంబరు20(ప్రభాత ఉదయం): న్యూ డిల్లీ పర్యటనలో ఉన్న ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉప కులపతి ప్రొఫెసర్ అల్డాస్ జానయ్య బుధవారం యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్ చైర్మన్ డాక్టర్ జగదీశ్వర్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు జాతీయ విద్యావిధానం యొక్క ప్రాధాన్యత, అవశ్యకతలపై చర్చించారు. డిసెంబరు 20వ తేదీన జరుగనున్న వ్యవసాయ విశ్వవిద్యాలయం వజ్రోత్సవాలలో పాల్గొనవలసిందిగా ప్రొఫెసర్ అల్డాస్ జానయ్య విన్నపానికి డాక్టర్ జగదీశ్వర్ సానుకూలంగా స్పందించారు. వ్యవసాయ విశ్వవిద్యాలయం క్యాంపస్ లో నూతనంగా నిర్మించ తలపెట్టిన బాలికల వసతి గృహ నిర్మాణానికి యూజీసీ తన వంతు సహకారాన్ని అందిస్తుందని హామీ ఇచ్చారు. ఇరువురు చిన్న నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుని ఆనందంగా గడిపారు. డాక్టర్ జగదీశ్వర్, ప్రొఫెసర్ అల్డాస్ జానయ్య లది నల్గొండ జిల్లాలోని మామిడాల గ్రామం కావడం విశేషం.

## తెలంగాణలో తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం



పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యుడు బక్కని నరసింహులు, సామ భూపాల్ రెడ్డిలు..



మాట్లాడుతున్న సామ భూపాల్ రెడ్డి

బుద్వేల్, నవంబరు20( ప్రభాత ఉదయం) : తెలంగాణ లో తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం తీసుకురావడానికి ప్రతి ఒక్క నాయకుడు, కార్యకర్త కష్టపడి పనిచేయాలని తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యుడు బక్కని నర్సింహులు, మాజీ ఎంపీ కంబంపాటి రామ్మోహన్ రావు, పార్టీ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సామ భూపాల్ రెడ్డిలు అన్నారు. రాజేంద్రనగర్ సర్కిల్ ఉప్పరపల్లి సామ భూపాల్ రెడ్డి గార్డెన్స్ లో బుధవారం టీడీపీ చేవెళ్ల పార్లమెంటు నియోజకవర్గం కన్వీనర్ కె.వెంకటేశ్ గౌడ్ అధ్యక్షతన సభ్యత్వ నమోదు కార్యక్రమం జరిగింది. అందుకు ముందుగా పార్టీ నాయకులు టీడీపీ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా బక్కని నర్సింహులు మాట్లాడుతూ, తెలుగు దేశం ప్రభుత్వ హయంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు నేటికి ప్రజలకు వాటి ఫలాలను ఇస్తున్నాయన్నారు. పార్టీ మాజీ ఎంపీ కంబంపాటి రామ్మోహన్ రావు మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీకి ప్రజలలో నేటికి ఆదరణ ఉందన్నారు. పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సామ భూ పాల్ రెడ్డి మాట్లాడుతూ, రాజేంద్రనగర్ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వాన్ని పెద్ద ఎత్తున చేపడతామన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న టీడీపీ సినియర్ నాయకుడు. తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యుడు నన్నూరి నర్సి రెడ్డి మాట్లాడుతూ,తెలుగుదేశం పార్టీకి రాబోయే రోజులలో తెలంగాణలో మంచి భవిష్యత్తు ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మహేశ్వరం పార్లమెంటు కన్వీనర్ జగదీశ్వర్ రెడ్డి, ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు రాఘవులు, ఎన్ వెంకటేశ్, అహ్మద్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

